నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 13 జులై 2024 | పేజీలు 8

## రేపు సోమశిలకు మంత్రులు నిమ్మల, ఆనం, నారాయణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాకు చెందిన మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ ఆహ్వానం మేరకు జిల్లా వరప్రసాదిని అయిన సోమశిల జలాశయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించేందుకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల సందర్శనకు విచ్చేయ నున్నారు. ఆదివారం సోమశిల జలాశయాన్ని రాష్ట్ర దేవా దాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించనున్నారు. అనంతరం సోమేశ్వరాలయం, కండ లేరు రిజర్వాయరును మంత్రులు పరిశీలించనున్నారు. సోమశిల, కండలేరు జలాశయాల అభివృద్ధి, పురాతన సోమేశ్వరాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను మంత్రులు ఆనం, నారాయణ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడి దృష్టికి తీసుకెళ్లి ప్రాథమికంగా చేపట్టాల్సిన పనులను మంత్రికి వివరించనున్నారు. ప్రధానంగా సోమశిల ఆఫ్రాన్, రక్షణ గోడ నిర్మాణ పనులు, గేట్ల మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసేలా మంత్రులు జలవనరుల శాఖ మంత్రికి వివరించనున్నారు.

## కన్పించిందా జాగా..
# వేసెయ్ పాగా!

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో అనాధీన మైనా, గ్రామన త్వమైనా, వాగు, రోడ్డు పోరంబోకు అయినా ఖాళీ స్థలం కన్పించిందా.. జాగా వేసేయడమే పనిగా దశాబ్దకాలంగా సాగి పోతోంది. తాజాగా మరిం తగా పెచ్చుపెరిగింది. కబ్జాల పర్వం వీవర్స్ కాలనీ, శాంతిన గర్, నెల్లూరు పాళెం కూడలి తదితర ప్రాంతా ల్లో యధేచ్ఛగా సాగుతుండగా అమ్యామ్యాల మత్తులో అధికారులు ఏమాత్రం పట్టిం చుకోవడం లేదని, అనధి కారికంగా అధికారులే వాటిని ప్రోత్సహించారని, వారి భరోసా తోనే కబ్జాల పర్వం యధేచ్ఛగా ఎలాంటి జంకుగొంకు లేకుండా సాగిపోతోందని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు.



**కబ్జాలకు నిలయంగా వీవర్స్‌కాలనీ**
**ఖరీదైన నగృహాలు, షోరూములు,**
**షాపింగ్ కాంప్లెక్స్‌లతో కాలనీ**
**అమ్యామ్యాల మత్తులో అధికారులు**

ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో అనాధీనమైనా, గ్రామనత్వమైనా, వాగు, రోడ్డు పోరంబోకు అయినా ఖాళీ స్థలం కన్పించిందా.. జాగా వేసేయడమే పనిగా దశాబ్దకాలంగా సాగి పోతోంది. తాజాగా మరింతగా పెచ్చుపెరిగింది. కబ్జాల పర్వం వీవర్స్‌కాలనీ, శాంతినగర్, నెల్లూరు పాళెం కూడలి తదితర ప్రాంతాల్లో యధేచ్ఛగా సాగుతుండగా అమ్యామ్యాల మత్తులో అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, అనధికారికంగా అధికారులే వాటిని ప్రోత్సహించారని, వారి భరోసా తోనే కబ్జాల పర్వం యధేచ్ఛగా ఎలాంటి జంకు గొంకు లేకుండా సాగిపోతోందని సర్వత్రా వ్యాఖ్యాని స్తున్నారు. వ్యాపారులు, మున్సిపల్ ఉద్యోగి, నాయ కులు, కొందరు బాధ్యతకలిగిన వృత్తిలోని వారు కూడా ఈ ఆక్రమణలకు పాల్పడుతున్నారని, ఒక్కో స్థలం ఆక్రమించడం, సాధారణ, అధునాతన, ఖరీదై న భవనాలు నిర్మించుకోవడం, మరో స్థలంపై కన్నేయడం, కబ్జాచేయడం, లక్షలాది రూపాయలకు విక్రయించడం, వారు నిర్మాణాలు ప్రారంభించడం జరుగుతోంది. వీవర్స్‌కాలనీ గతంలో చేనేత కార్మికులు 50 మందికి స్థలాలు, గృహాలు మంజూ రు చేయగా క్రమీణా కొందరు తమ వృత్తి గిట్టుబా టుకానందున ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోగా సుమారు 20 కుటుంబాలవారే ఉంటున్నారని, వెళ్ళి న వారు తమ స్థలాలను కొందరికి విక్రయించారని, కొన్నవారు మరింతగా స్థలాలు కబ్జాచేసి అధునాతన భవనాలు నిర్మించుకున్నారని చెబుతున్నారు. కాలనీ అనే పదానికే అర్థం మారిపోయి ఖరీదైన భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, షోరూములు దర్శనమిస్తున్నా యి. అన్నీ ఆక్రమిత స్థలాలే కావడం, అదీగాక రోడ్డు, వాగు పోరంబోకు కావడం విశేషం, ఎవరైనా ఫిర్యాదు చేసినా, ఏదేని పత్రికల్లో ప్రచురితమైనా ఆ రోజు మాత్రం అధికారులు స్పందించినట్లు, ఎవరూ ఆక్రమించరాదంటూ బోర్డులు ఏర్పాటుచేయడం, హడావిడి చేయడం తంతుగా ఉంటోంది. మర్నాటి నుండే ఆ అధికారులే భరోసా ఇచ్చారంటూ ఆక్రమ ణ దారులు తమ పనులు యధావిధిగా యధేచ్ఛగా సాగిస్తుంటారు. ఇదేతంతు

2లో

## గుట్టుచప్పుడు లేకుండా..
# దందా

అర్ధరాత్రిళ్లో చేపల తరలింపు

కానరాని అధికారుల పర్యవేక్షణ

**అధికారుల పర్యవేక్షణ లోపం, మెతక వైఖరి, ఉదాసీనత అక్రమ మత్స్య వేటగాళ్లకు వరంగా మారింది. అధికారుల నిషేధాజ్ఞల నిబంధన ప్రకటనకు కట్టుబడి ఉన్నామంటూనే.. తమ దందాను సరికొత్త మార్గాన కానిచ్చేస్తున్నారు.**



అనంతసాగరం, మేజర్‌న్యూస్ :

సోమశిల జలాశయంలో చేపల వేటను నిషేధిస్తూ జులై 1న అధికారిక బహిరంగ ప్రకటన జారీ అయిన విషయం విధితమే.తల్లి చేప ప్రస్తుతం గ్రుడ్డు దశలో ఉంటున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ రెండు నెలల కాలం కఠిన ఆజ్ఞలు అమ లులో ఉంటున్న పరిస్థితి. చేపల పునరుత్పత్తికి అవకాశం ఉంటూ భవిష్యత్తు జాలర్ల జీవ నోపాధి వేటకు భరోసా కల్పించడమే నిషేధం ముఖ్య ఉద్దేశం. అయితే వారి స్వకీయ లాభా ర్జనే ధ్యేయంగా పేరాశతో ఉన్న కొందరు స్వార్థపరులు నిబంధనలను ఎప్పటిలాగే బేఖా తర్ చేస్తున్నారు. అక్రమ, నిషేధ మత్స్య వేటకు ఈ ఏడాది అనుకూల అవకాశాలు లేకపోవ డంతో ముష్కరులు సరికొత్త పంథాను అవలం బిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ, పరిశీలన లేకపోవడంతో గుట్టు చప్పుడు కాకుండా ప్రాణ కోటి నిదురోయే వేళ మత్స్య సంపదను దోచేం దుకు ముష్కరుల అవతారం ఎత్తుతున్నారు.

నిషేధిత అలివి వలలతో, స్థానికేత రులైన బూటకపు వేటగాళ్లను రంగంలో దింపి లక్షలాది రూపాయలను ఆర్జిస్తూ.. కోట్లాది చేప పిల్లల పునరుత్పత్తికి విఘాతం కల్పిస్తూ కొంద రు స్థానిక వ్యాపారులు కుబేరులవు తున్నారు. అయితే విసురు వల వేస్తే కానీ పూట గడవని నిరుపేద జాలర్లు మాత్రం ప్రభుత్వ నిబంధన లకు లోబడి, భవిష్యత్తు మత్స్య వేటకు ఉన్న అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని మిన్నకుండి పోతున్నారు. ఆకలితో అలమటించిపోతున్నా..

మిగతా 02లో

### వాహనదారులు రవాణా శాఖ
## నిబంధనలను పాటించాలి

### హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : సీనియర్ సివిల్ జడ్జి వాణి




మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వాణి

**వాహనదారులు రవాణాశాఖ నిబంధనలు పాటించడం తోపాటు తప్పనిసరిగా సీట్ బెల్ట్, హెల్మెట్‌లను ధరించాలని సీనియర్ సివిల్ జడ్జి వాణి పేర్కొన్నారు.**

వివరాలు 2లో

# వాహనదారులు రవాణా శాఖ నిబంధనలను పాటించాలి

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : సీనియర్ సివిల్ జడ్జి వాణి




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** వాహనదారులు రవాణాశాఖ నిబంధనలు పాటించడంతోపాటు తప్పనిసరిగా సీట్ బెల్ట్, హెల్మెట్‌లను ధరించాలని సీనియర్ సివిల్ జడ్జి వాణి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో రహదారి భద్రత హెల్మెట్ ప్రాముఖ్యత అంశంపై అవగాహన సదస్సు జరిగింది. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆధ్వర రహదారి భద్రత సంబంధించి మోటార్ వాహనాలు చట్టాలపై అవగాహన, హెల్మెట్ ధారణ, సీట్ బెల్ట్ ధరించడంపై అవగాహన, కార్యాలయానికి వచ్చిన అన్ని రకాల దరఖాస్తుదారులకి అవగాహన కల్పించారు. నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల మేరకు రహదారి భద్రత హెల్మెట్ ప్రాముఖ్యత కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బైక్, స్కూటర్ రైడర్స్, పిలియన్ రైడర్స్ అందరూ కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని, వాడుతున్న హెల్మెట్ నాణ్యతగా ఉండాలని తెలియజేశారు. హెల్మెట్లు నిస్సందేహంగా వాహన రైడర్ యొక్క అత్యంత ముఖ్యమైన భద్రతా సామాగ్రిగా తెలియజేశారు. రాజ్యాంగ అధికరణ 39 (ఏ) ప్రకారం ప్రభుత్వం ఒక చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలతో ముఖ్యంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు నిరక్షరాస్యులు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం అందజేయాలని ,ఆ దిశగా ప్రభుత్వం 1987వ సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా న్యాయ సేవాధికార సంస్థల నేర్పరిచి ప్రతిష్టాత్మకంగా ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించింది అని తెలియజేశారు. వినోద్ కుమార్ జ్యుడీషియల్ మ్యాజిస్ట్రేట్ , రైల్వేస్ మాట్లాడుతూ మోటార్ వాహన నియమాల ఉల్లంఘన, వాటి జరిమానాల వివరాలను విశదీకరించారు. అఖిల మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ.. రహదారి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించాలని, రోడ్డు ప్రమాదాల గణాంకాలు భారతదేశమంతా ఆశాజనకంగా కనిపించడం లేదని, సత్వరమే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ తమ సామాజిక బాధ్యతగా గుర్తెరిగి రహదారి భద్రతలో అందరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు. బైక్ నడుపుతున్నప్పుడు రైడర్, పిలియన్ రైడర్ కూడా విధిగా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఉప రవాణా కమిషనర్ చందర్ మాట్లాడుతూ.. న్యాయమూర్తులు తమ వృత్తిలో పూర్తిగా నిమగ్నమైనప్పటికిని, తమ అమూల్యమైన సమయాన్ని రహదారి భద్రతకు సంబంధించి అవగాహన కల్పించడంలో ముందుకు రావటం పట్ల రహదారి భద్రత ఎటువంటి ప్రాముఖ్యత సంతరించుకుందో తెలియజేశారు. ప్రతి మంగళవారం రహదారి భద్రత సంబంధించి జిల్లాలో ఏదో ఒక రవాణాశాఖ కార్యాలయంలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు కల్పించడమనేది విధిగా జరుగుతుందన్నారు. రహదారి ప్రమాదాల నివారణ, తగ్గింపుపై విద్యార్థులకు అనునిత్యం అవగాహన కల్పించడమే అవగాహన సదస్సు లక్ష్యంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ సింహ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కావలి, అనూష అదనపు జూనియర్ సివిల్ జడ్జి సూళ్లూరుపేట, ప్రాంతీయ రవాణా శాఖ అధికారి ఇన్చార్జ్ కొర్రపాటి మురళీమోహన్, మోటార్ వాహన తనిఖీ అధికారులు బాలమురళీకృష్ణ, పూర్ణచంద్రరావు, స్వప్నిల్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, విగ్నేశ్వర్ లాల్, మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు లేకుండా దందా ?

(మొదటి పేజీ తరువాయి)




అధికారిక ఆదేశాలను అనుసరిస్తున్నారు.

**భద్రత, పర్యవేక్షణ లేని ప్రాజెక్టు ప్రాంతాలు :**

సోమశిల ప్రాజెక్టు గేట్ల నుండి లోతట్టున ఒక కిలోమీటర్ వరకు మన జిల్లా పరిధి ఉంటుంది. ఆపై నుంచి కడప జిల్లా కావడం గమనార్హం.అయితే మచ్చ వేట దోపిడీదారులు సోమశిల పరిధి కాకుండా ఆపై లోతుకు వెళుతూ నిషేధిత అలివి వలలతో వేట సాగిస్తున్నారు. చేజిక్కించుకున్న చేపలను లోతట్టు జలాశయ అటవీ మార్గాల గుండా బద్వేలు మండలం కుంట వద్దగల పోలీస్ చెక్ పోస్ట్ ను దాటుకుని నెల్లూరుకు ఎట్టకేలకు రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వాహన ప్రయాణాల వ్యయం అధికమవుతుంది. ఈ ప్రయాసను సులభతరం చేసేందుకు సరికొత్త కాల పందాకు వారు తెర లేపారు. సోమశిల ప్రాజెక్టుపై నుండి లోతట్టున జలాశయ నీటి రేవు వరకు తమ వాహనాన్ని అర్ధరాత్రి వేళల్లో తరలిస్తూ పట్టిన చేపలను నింపుకొని యదేచ్ఛగా సాగిపోతున్నారు. ప్రాజెక్టు పైన ఉన్న ప్రధాన గేటు వద్ద ఎటువంటి కాపలా లేకపోవడం గమనార్హం. ఎవరు కూడా ఆ గేట్ల గుండా లోనికి వెళ్లాలన్న ప్రాజెక్టు వారి అనుమతి తప్పనిసరి. ఆ ప్రక్కనే పక్కా ప్రాజెక్టు అధికారుల నిర్విరామ నిషేధాజ్ఞలతో ఎవరు లోనికి వెళ్లకుండా ఓ గేటు ఉంది. బాలాజీ పవర్ ప్లాంట్‌కు నీటిని అందించే ఇంటెక్ లోనికి ప్రవేశించే ముఖద్వారంగా ఉన్న ఆ గేటు ప్రాజెక్టు అధికారుల పర్యవేక్షణ, భద్రత, నియంత్రణలో ఉండాలి. అయితే ఆ గేటు నేడు ఎవ్వరు ఎప్పుడైనా లోతట్టు జలాశయ గేట్ల వద్దకు వెళ్లొచ్చు అన్న తీరుగా తెరచి ఉండటం విశేషం. దీంతో ఈ పరిస్థితులు అక్రమ మత్స్య వేట సాఫీగా సాగించేందుకు పుష్కలంగా అనుమతులు ఎవరైనా ఇచ్చారా అన్నట్లుగా దర్శనమిస్తున్నాయి. తాళాలు లేని ఈ గేట్ల ద్వారా, మత్స్య శాఖ సిబ్బంది పర్యవేక్షణ కరువై నేడు అర్ధరాత్రిలో అక్రమ చేపల రవాణా అడ్డుగోలుగా సాగిపోతుందన్న ఆరోపణలు తీవ్రంగా వినవస్తున్నాయి. సమన్వయంతో నిబంధనలను అమలు చేయాల్సిన మత్స్యశాఖ, ప్రాజెక్టు, పోలీసులు ఇకనైనా దృష్టి సారించాలని సర్వత్రా కోరుతున్నారు.



# కన్పించిందా జాగా.. వేసెయ్ పాగా !





(మొదటి పేజీ తరువాయి)

దశాబ్దకాలంగా కొనసాగుతోంది. కాలనీముంగిన రోడ్డు అంచున ఖరీదైన షోరూములు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించారు. కాలనీలో ఖరీద్కెన భవనాలు నిర్మించారు. వాగును ఆక్రమించారు. తాజాగా వాగుకు ఆవలిప్రాంతంలో కబ్జాకోసం పొలాన్ని చదును చేశారు. మరి ఇంతజరుగుతున్నా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా ఏ అధికారి స్పందించకపోవడం గమనార్హం. ఎవరైనా పేదలు, జర్నలిస్టులు కాసింత ఇంటిస్థలం కావాలంటే సవాలక్ష నిబంధనలు చూపే అధికారులు ఇలాంటి భారీ కబ్జాలు, వాగు, రోడ్డు పోరంబోకు ఆక్రమణలు, కాలనీవాసుల స్థలాల అన్యాక్రాంతం కానరాదా అని కూడా పలువురు ప్రశ్నిస్తున్నారు. వీవర్స్ కాలనీలో ఓ మహిళ నుండి కొంత స్థలం కొనుగోలు చేసి మరికొంత ఆక్రమించి ఖరీద్కెన భవనం నిర్మించిన ఓ వ్యాపారి ఆసమీపంలోని గిరిజనుల కాలనీలో ఇద్దరి స్థలాలు కారు చౌకగా కొట్టేసి నాలుగు గదులు నిర్మించారు. అవి కూడా అధికారులకు కన్పించడం లేదంటే వారు ఆక్రమణదారులకు ఎంతగా సహకరిస్తున్నారో అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. శాంతినగర్‌లో ఆక్రమణల గురించి పత్రికలెంతగా ఘోషించినా ఎవరూ స్పందించలేదు. ఆక్రమణదారుల విషయమై గతంలో కొందరు అధికారులు విచారించి వారు అర్హులు కాదని లేల్చినా చర్యలు మాత్రం శూన్యం, ఇటీవల కూడా అక్కడ ఆక్రమణలు, ఇతర ప్రాంతాలవారికి అధికారుల పత్రాలు లభించాయని కూడా చెబుతున్నారు. మరి ఈ కబ్జాల పరిస్థితిని ఉన్నతాధికారులేమైనా పరిశీలించి చర్యలు తీసుకుంటారేమో వేచి చూడాల్సి ఉంది.





# అన్నా క్యాంటీన్‌ని పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఫైర్ ఆఫీసు రోడ్‌లో తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు ఆకలి తీర్చుటకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంట్లు మూసివేసి వారి ఇష్టానుసారంగా వాటిని ఉపయోగ పెట్టుకున్నారు. మరల 2024లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయాన్ని సాధించింది. అయితే మరల తిరిగి అన్న క్యాంటీన్ ప్రారంభించేందుకు శుక్రవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అధికారులతో కలిసి అన్న కాంటీన్‌ని పరిశీలించారు. అనంతరం కావలి శాసనసభ్యులు కావ్య మాట్లాడుతూ.. కావలి పట్టణంలోని పేద ప్రజలు పేద రైతులు కార్మికులు నిత్యము ఎంతోమంది కావలికి వస్తుంటారని వారి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ని నిర్మించేందుకు మరల తలపెట్టి తలపెట్టడం గొప్ప విషయమని, అయితే ఆగస్టు 30వ తేదీ లోపల అన్న కాంటీన్ ని ప్రారంభిస్తామని అలాగే ఇంకొక అన్న క్యాంటీన్ కూడా ఒంగోలు బస్టాండ్ ఏరియాల్లో కార్మికులు అత్యధికంగా ఉండే ప్రదేశము వీరికి అందుబాటులో అన్నా క్యాంటీన్ ఉంటే ఎంతో ఉపయోగపడుతుండి అనే ఉద్దేశంతో ఒంగోలు బస్టాండ్‌లో ఇంకొక అన్న క్యాంటీన్ ప్రారంభించేందుకు అది ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ కావలి పట్టణంలో గత ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ ను ఒక ప్రైవేటు క్లబ్‌గా మార్చి దానికి



ఖర్చయిన కరెంటు బిల్లును మున్సిపల్ వారిచేత కట్టించినట్లు సమాచారం. దీనిపై ఎమ్మెల్యే వివరణ ఇస్తూ విచారణ చేసి దీని మీద తప్పకుండా విచారణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ సీనా నాయక్ డిఎస్పి వెంకటరమణ మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, వన్టౌన్ సిఐ రాజేష్, మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, ఏగురి చంద్రశేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్, రాజ్ కుమార్ చౌదరి, మున్సిపల్ డీఈ సాయిరాం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్సిడీ బియ్యం, కందిపప్పు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శుక్రవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి రైతు బజార్లో ప్రభుత్వం ప్రజలకు అందించే సబ్సిడీపై అందించే నిత్యవసర సరుకులను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు బజారును ఆయన అణు అణువునా తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ వ్యాపారస్తులను పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం అందించే సబ్సిడీ కందిపప్పును, బియ్యాన్ని ప్రారంభించారు.

అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. రైతు బజార్లు రైతులు తమ పండించిన పంటను తెచ్చుకొని అమ్ముకోవడం వారిని సక్రమంగా చూసుకోవాల్సిన బాధ్యత వారికి కావలసిన సదుపాయాలను కలిగించే బాధ్యత ప్రభుత్వ అధికారులది ఇక్కడ పనిచేస్తున్న ఎస్టేట్ ఆఫీసర్ అని తెలిపారు. అంతేకాకుండా అక్కడ వాతావరణం పరిశీలించి ఎయిర్ ఫ్రెష్ అయ్యే దానికి బిగించవలసిన రేడియేటర్లను సక్రమంగా అమలు అయ్యే విధంగా చూడాలని, అలాగే రైతు బజార్లో దుర్వాసన ఎక్కువగా వెలుగోడుతుందని దీని వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతారని దీనిమీద ఎస్టేట్ ఆఫీస్ దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. ప్రజలు అందించే డబ్బులతో రైతుబజార్ని అభివృద్ధి చేయాలని అలాగే మరుగుదొడ్లు కూడా శుభ్రంగా ఉంచాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపాలిటీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సీనా నాయక్, డీఎస్పీ వెంకటరమణ, వన్టౌన్ సిఐ రాజేష్, గుత్తికొండ కిషోర్, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, జ్యోతి బాబురావు, కందుకూరి సత్యనారాయణ ఎమ్మార్వో నాగేష్, కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తట్టవర్తి రమేష్, తిరువీధి ప్రసాదు నీ గురి చంద్రశేఖర్ సమ్మన వెంకటసుబ్బయ్య, నున్న మురళి టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్ ఆక్రనులపై ఎవరైనా సరే ఉపేక్షించవద్దు

## ▶ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శుక్రవారం రైతు బజార్‌ని పూర్తిగా శాసనసభ్యులు పర్యవేక్షించారు. అనంతరం పాత్రికేయలతో, అధికారులతో మాట్లాడుతూ.. కావలి రైతు బజార్‌కు కూరగాయలు కొనుక్కునేందుకు ప్రజలు వచ్చినప్పుడు వారికి కనీసం టూ వీలర్ పెట్టుకోవడానికి కూడా పార్కింగ్ లేకుండా ఆక్రమణలు ఉన్నాయని చివరికి వన్ టౌన్ పోలీస్ స్టేషన్, డిఎస్పి ఆఫీసులో అధికారులు బయటికి వస్తున్నప్పుడు అక్కడ అడ్డుగోలుగా పెట్టిన ప్రజలను అధికారులు తీయమని చెప్పవలసి విన్న పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. అనంతరం అధికారులకు అక్కడ అక్రమంలో ఉన్న వారు తెలుగుదేశం వారా వైసీపీ వారా జనసేన వరా అనేది కాకుండా పార్టీలతో సంబంధం లేకుండా ఎవరైనా సరే ఆ క్రమంలో ఉన్నవారిని తొలగించి ప్రజలకు పార్కింగ్ అవకాశాన్ని కల్పించాలని అప్పుడే ప్రజలు ఎక్కువమంది రైతు బజార్ కి వచ్చి కూరగాయలు, నిత్యవసర



సరుకులు కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు. అంతేకాకుండా కావలి పట్టణాన్ని పాలకులమైన మాతో కలిసి అధికారులు అభివృద్ధి పరచుకొనేందుకు నేను సిద్ధంగా ఉన్నానని అధికారులు కూడా సిద్ధమా.. అని ప్రశ్నించారు. కాబట్టి సిద్ధంగా ఉన్న అధికారులు మాతో కలిస్తే కావలిని అభివృద్ధి చేసేందుకు తోడ్పడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ సీనా నాయక్ డిఎస్పి వెంకటరమణ, కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, తహసిల్దార్ నాగేష్, సత్యనారాయణ, వన్టౌన్ సిఐ రాజేష్, కిషోర్ బాబు, రాజకుమార్ చౌదరి జ్యోతి బాబురావు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తట్టపర్తి రమేష్,సమ్మనసుబ్బయ్య నున్న మురళి బిజెపి, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పేద పిల్లలు ఆడుకోవడానికి

# పార్కులు ఏర్పాటు చేయాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పేద పిల్లలు ఆడుకోవడానికి పార్కులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న నాయకులకు జనసేన నాయకులు అభినందనలు తెలియజేశారు. గునుకుల కిషోర్ నెల్లూరు రూరల్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనలతో టెక్కేమిట్ట ప్రాంతంలో మహాలక్ష్మమ్మ గుడి పక్కన ప్రభుత్వ స్థలం వ్యర్థాలు నిండి స్థానికులకు ఇబ్బందిగా ఉండటంతో వాటిని క్లీన్ చేసి పార్కుగా ఏర్పరిస్తే పేద పిల్లలు ఆడుకోవడానికి ఉపయోగపడుతుందని, పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తున్న మాజీ మేయర్ తెలుగుదేశం నాయకురాలు నంది మండలం భానుశ్రీ ని కలిసి అభినందనలు తెలపడం జరిగింది. టుడ్కో ఇళ్ళ వద్ద కూడా పార్కులు ఏర్పాటు చేసి పార్కులు కేవలం ధనికులకే కాదు పేద పిల్లలు ఆడుకోవడానికి పార్కులు అవసరం ఉందంటూ ఐదు సంవత్సరాల ముందు ఎన్నో పార్కులు నిర్మించి ఆగిన మిగిలిన పార్కులు పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్తున్న మున్సిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ బాటలోనే తెలుగుదేశం నాయకులందరూ కూడా పేదల పట్ల అభిమానం చూపడం హర్షనీయం. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వైసిపి నాయకులు సహజ వనరులు ఎలా దోచుకు తినాలి.. ప్రజలను ఎలా పీడించి డబ్బులు అక్రమంగా సంపాదించాలని ఆలోచనలతో ఉంటే ప్రస్తుత మా ప్రజా ప్రభుత్వ నాయకులు తమ సమయాన్ని పేదల జీవన ప్రమాణాల పెంచేందుకు వెచ్చించటం అభినందనీయమన్నారు. నంది మండలం భాను శ్రీ గతంలో నగర మేయర్‌గా అప్పట్లోనే పార్కుల స్థలాలను వెలికి తీసేందుకు చేసిన ప్రయత్నాలు సేవలు ప్రజలందరూ మర్చిపోనివని మరొక్కసారి గుర్తు చేశారు.

# కౌలు రైతులకు అవగాహన సదస్సు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని పంచేడు, మినగలు గ్రామాలలో కౌలు రైతుల కార్డుల రైతులకు మంజూరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎం.సురేంద్రరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రాల పరిధిలోని రైతులకు పంట సాగుదారున్ని హక్కు ధ్రువీకరణ పత్రాలను ఈ ఆన్లైన్ ద్వారా మంజూరు చేయుటకు పంట నమోదుకు, సబ్సిడీలో విత్తనాలు, ఎరువులు పొందుటకు, ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం వాటిలితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నష్ట పరిహారం పొందుటకు, పండించిన పంటను వ్యవసాయ కేంద్రాల్లో అమ్ముకునుటకు రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల ఇన్సూరెన్స్ కార్యక్రమాలు పొందుటకు కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి కౌలు కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు, వీఏఏలు పాల్గొన్నారు.

# రేవూరు విద్యార్థులు త్రిబుల్ ఐటీకి ఎంపిక

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం రేవూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు త్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారు. 2023-24 విద్యా సంవత్సర విద్యార్థులు ఐదుగురు త్రిబుల్ ఐటీకి సీటు సంపాదించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. పి.దివ్య, బి.శృతి, వి.చందు, ఎం.విష్ణుతేజ, ఆర్.సాయి లక్ష్మి లను ఎంఈఓ-2 కాటన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అల్లం పార్టీ వెంకటేశ్వర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది గ్రామస్తులు అభినందనలు తెలిపారు. శ్రమకు తగ్గ అవకాశం విద్యార్థులకు వచ్చిందని, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పడ్డాయని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని కాటంరెడ్డి వారిని ఆశీర్వదించారు.

పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం ఫలితాలలో..

# డీబీఎస్ కళాశాల విద్యార్థులు ఘన విజయం



**కావలి, మేజర్‌న్యూస్ :** డీబీఎస్ కళాశాలలో పాలిటెక్నిక్ స్థాపించిన మొదటి సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించినారు. విద్యార్థులకు కరస్పాండెంట్ దాంశెట్టి సుధీర్ నాయుడు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ నాయుడు మాట్లాడుతూ.. డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల అనుబంధంగా 2022లో డివిఎస్ పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించడం జరిగిందని, మొదటి సంవత్సరంలో పరీక్ష ఫలితాలు గురువారం నాడు వెలువడినాయని, ఈ ఫలితాల్లో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు అద్భుతంగా తన తమ ప్రతిభను కనబరిచారని, విభాగాలపరంగా విభాగం నుండి 9.13 జీ.పీ.ఏ అభిలాష్ అనే విద్యార్థి మొదటి స్థానంలో ఉండగా ఈసీఈ విభాగం నుండి 8.24 జీ.పీ.ఏ తో ఎస్కే జాకీర్ అనే విద్యార్థి మొదటి స్థానంలో సి.ఎస్సి విభాగం నుండి 7.9 జి.పి.ఏతో పూజశ్రీ అనే విద్యార్థిని ప్రథమ స్థానంలో తమ సత్తాను చాటగా ఇదే విభాగానికి చెందిన పీ.హెచ్ అరుణ 7.7 జి.పి.ఏతో తర్వాత స్థానంలో తన ప్రతిభను చాటారు. మంచి ఫలితాలు కళాశాలకు అందించిన ప్రతి విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు. పాలి టెక్నిక్ కళాశాల విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగ కలపని యాజమాన్యం పనిచేస్తుందని ద్వితీయ సంవత్సరం నుండి ఉద్యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్యాంసుందర్, కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ పరీక్ష విభాగ అధిపతులు ఎన్వి. కిషోర్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యానికి పెద్ద పీట వేస్తున్నాం : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రజా వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాలెంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో దొడ్ల రుక్మిణమ్మ – వరదా రెడ్డి, దొడ్ల పార్థసారథి రెడ్డి – లలితమ్మ ట్రస్ట్ తరఫున అందించిన అత్యాధునిక సీటీజీ మెషిన్ (కార్డియోటోకోగ్రఫీ), దొడ్ల కోదండరామిరెడ్డి సమకూర్చిన ఫిజియోథెరఫి సైకిల్, బెడ్ స్కీన్స్‌లను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిని పరిశీలించారు. ల్యాబ్‌లు, ఆసుపత్రిలో వసతులపై ఆరా తీశారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించామని, పలు సమస్యలను వైద్యాధికారి ప్రభావతి తన దృష్టికి తెచ్చారన్నారు. రోజుకు దాదాపు 250 నుంచి 300 మంది అవుట్ పేషంట్లకు సేవందించే ఈ ఆసుపత్రిలో కొన్ని మౌలిక వసతుల కొరత ఉందని అన్నారు. చిన్న పిల్లల డాక్టర్ పోస్టు, స్టాఫ్ నర్సు, హెడ్ నర్సు పోస్టులు వీలైనంత త్వరలోనే భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. కాన్పుల వార్డులో ఏసీ అవసరం ఉందని, అలాగే పోస్ట్ మార్టం రూమ్ సరిగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. కరెంట్ పోయిన సందర్భాల్లో రోగులకు వైద్యం చేసేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని, ఇన్వర్టర్ గాని, జనరేటర్ గానీ ఇక్కడ అవసరం ఉందన్నారు. అవి కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణ కూడా పరిశుభ్రంగా ఉండాలని, ఎక్కడా అపరిశుభ్రత అనేది లేకుండా పనిచేయాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.

కార్యక్రమంలో కమిషనర్ రమణ బాబు, టీడీపీ బుచ్చి టౌన్ అధ్యక్షులు ఎంవీ శేషయ్య, రూరల్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, దాత దొడ్ల కోదండరామిరెడ్డి, ఎంపీడీవో రాజేశ్వరి, వైద్యాధికారి పద్మావతి, ముఖ్య నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ చైర్మన్ పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, కౌన్సిలర్ లక్ష్మీకాంతమ్మ, పుట్ట ధనలక్ష్మి, పుట్ట రంగనాథం, సూరా శ్రీని వాసులురెడ్డి, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, పురిణి హరనాథ్, ఉప్పల మహేంద్ర, గోపి, నరేష్, వింజం రమేష్, భువనేశ్వరం మురళీకృష్ణ, గుత్తా శ్రీనివాసులు, జనసేన నాయకులు మాధవ్, బీజేపీ నాయకులు కాసా శ్రీనివాసులు, బెజవాడ వంశీధర్‌రెడ్డి, చప్పిడి శ్రీనివాసులు, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, జూగుంట పురుషోత్తం, హరినాథ్, కిషోర్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 139వ సంఘ వార్షికోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని స్టేట్ పేటలో నెలకొల్పి యున్న బర్డిట్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్టు చర్చి 139వ సంఘ వార్షికోత్సవ వేడుకలకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 39 సంవత్సరాల సందర్భంగా భారీ కేక్ను కట్ చేశారు అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. క్రిస్టియన్ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. 139 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ చర్చిలో ఎంతోమంది ప్రార్థనలు నిర్వహించి ఉంటారని వారి కోరికలను ఏసు ప్రభువు నెరవేర్చి ఉంటారని తెలిపారు. స్టేట్ పేట వారంతా ఇదేవిధంగా ఐక్యంగా ఉంటూ విజయాలు అందుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదర సోదరీమణులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి టీడీపీ జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# తప్పిన పెను ప్రమాదం..

- ఎదురెదురుగా రెండు కార్లు ఢీ
- ఒక వ్యక్తికి గాయాలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని ఒక వ్యక్తికి గాయం అయినా సంఘటన నెల్లూరు జిల్లా పొదలకూరు ప్రధాన రహదారిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రాజంపేట నుంచి నెల్లూరుకు వెళ్తున్న ఇటియోస్ కారు, నెల్లూరు నుంచి కలిచేడు వెళుతున్న సుజుకి కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆ వ్యక్తిని పుటాహుటిన పొదలకూరు సామాజిక వైద్యశాలకు తరలించారు.

# టీచింగ్ కొరత లేకుండా చూడండి : జనసేన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గత వారంలో కేఎన్ఆర్ మున్సిపల్ స్కూల్‌ని సందర్శించిన జనసేన నాయకులు గునుకుల కిషోర్ విద్యార్థుల ఇబ్బందులను సమీకరించిన సంబంధిత అధికారులను కలిశారు. డీఈఓ టీచింగ్ స్టాఫ్‌కి కొరతను పూరించేందుకే చర్యలు తీసుకుంటున్నామని ఒకటి రెండు రోజుల్లో టీచర్లు అందరూ కూడా వస్తారని తెలిపారు. అదే విధంగా ఏపీసీ వివరిస్తూ పూతపని చేస్తే పూర్తవ్వగలిగే క్లాస్ రూములు విషయమై నిదులు సమీక్షిస్తున్నామని ఇది కూడా రెండు మూడు వారాల లోపల పూర్తి చేసి విద్యార్థుల అసౌకర్యాన్ని తీరుస్తామని తెలిపారు. ఇక స్కూల్లో బెంచిలు, మరుగుదొడ్ల నిర్మాణ విషయమై కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కలవాల్సిందిగా సూచించారు. ఈ విషయంలో సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్న నెల్లూరు రూరల్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి జనసేన పార్టీ పెద్దలకు ఈ స్కూల్ బెంచీలు నిర్మాణ విషయం తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు.

# ట్రిబుల్ ఐటీకి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎంపిక



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ట్రిబుల్ ఐటీ ఎంట్రన్స్ పరీక్షలలో మండల కేంద్రమైన వరికుంటపాడులోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బిరుదు రాజు తారక రాజు ఇడుపులపాయలో ట్రిబుల్ ఐటీలో సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య శుక్రవారం తెలిపారు. ప్రతిభ కనబర్చి సీటు సాధించిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య ఉపాధ్యాయులు వేణు, చంద్రమౌళి, ఉప్పు కొండయ్య,సుజనా కుమారి, సుజాత విద్యార్థిని అభినందించారు.

# ఎమ్మెల్యే కాకర్ల ఆర్థికసాయం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని స్టేట్ పేట ఎస్టీ కాలనీకి చెందిన ఇండ్ల సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో మంచాన బారిన పడి మంచానికి పరిమితమయ్యారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకురాగా గురువారం ఇండ్ల సుబ్రహ్మణ్యం నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే చేతుల మీదుగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# కౌలు రైతుల సాగుహక్కు పత్రాలపట్ల అవగాహన ఉండాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కౌలు రైతులు సాగుహక్కు పత్రాలపట్ల తగిన అవగాహన కలిగి ఉండాలని, తగిన ఆధారాలతో ఈ పత్రాలను పొందాలని ఆత్మకూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వి.దేవసేనమ్మ కోరారు. శుక్రవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు పర్యవేక్షణలో మండలంలోని నువ్వురుపాడు, బట్టేపాడు రైతుసేవాకేంద్రాల పరిధిలోని కౌలు రైతులకు పంట సాగుదారుల హక్కుపత్రాలు (సిసిఆర్‌సి) గురించి అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవసేనమ్మ మాట్లాడుతూ.. కౌలురైతులు ప్రభుత్వం అందించే ప్రయోజానలకోసం, పంట నష్ట పరిహారం, సబ్జిడి విత్తనాలు తదితరాలకోసం సిసిఆర్‌సి కార్డులు పొందాలన్నారు. మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు మాట్లాడుతూ.. విఆర్వోల ద్వారా సిసిఆర్‌సి కార్డులు పొందే విధానాలు, సిసిఆర్‌సి కార్డుల ఆవశ్యకత, ప్రయోజనాలు గురించి వివరించారు. రైతుల సందేహాలకు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో నువ్వురుపాడు సర్పంచ్ కటారి దొరసానమ్మ, నువ్వురుపాడు, బట్టేపాడు విఆర్వోలు రమణయ్య, బికారిసాహెబ్, విఏఏలు శ్రీప్రవల్లిక, ఏ.ఝాన్సీరాణి, కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయాత్ర విజయవంతానికి సన్నాహక కార్యక్రమం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరు-ముంబాయి రహదారిపై బైపాస్‌రోడ్డు జంక్షన్‌వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం, ఆలయం వద్దనుండి ఈనెల 21వ తేదీన హనుమాన్ శోభాయాత్ర పెద్దఎత్తున నిర్వహించనున్నామని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని హనుమాన్ భక్తులు కోరారు. ఈ శోభాయాత్రను గురించి అందరికీ తెలియజేసేలా శుక్రవారం పట్టణంలో హనుమాన్ భక్తులు కాషాయ వస్త్రాలు, జెండాలతో ర్యాలీగా పర్యటించి అందరికి ఈ కార్యక్రమ కరపత్రాలను అందజేశారు. ఆత్మకూరులో పెద్దఎత్తున హనుమాన్ శోభాయాత్ర నిర్వహించేలా ఏర్పాట్లు గావిస్తున్నారు. అందరినీ భాగస్వామ్యులను చేసేలా వారు ముమ్మరంగా పర్యటించి ప్రచారం సాగించారు. దుకాణాలు, కార్యాలయాలు, విద్యా సంస్థల వద్దకు కూడా వెళ్ళి కరపత్రాలు అందజేసి శోభాయాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. అందరూ మోటర్‌సైకిళ్ళపై హాజరుకావాలని వారు కోరారు. పార్టీలు, కులమతాలకతీతంగా విరివిగా ఈ శోభాయాత్రలో పాల్గొనాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో హనుమాన్‌భక్తమండలి ప్రతినిధులు పాల్గొన్నారు.


# సచివాలయాలకు పవన్‌కళ్యాణ్ ఫోటోలు బహుకరణ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని రెండు వార్డు సచివాలయాలకు శుక్రవారం స్థానక జనసేన నాయకులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన వ్యవస్థాపకులు కొణిదెల పవన్‌కల్యాణ్ చిత్రపటాలను స్థానిక జనసేన నాయకులు బహుకరించారు. ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆదేశాలమేరకు స్తానిక జనసేన నాయకుడు లక్ష్మిశెట్టి మాధవ ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను బహూకరించారు. స్థానిక అరుంధతాయవాడ సచివాలయం (5,12,13,14వార్డుల పరిధి) కు, రీసోర్స్‌సెంటర్ సచివాలయం (15,16,18 వార్డుల పరిధి)కు ఈ చిత్రపటాలను ఆయా సచివాలయాల సిబ్బందికి అందజేశారు. ఈసందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ తమ నాయకుడు రాష్ట్రంలో ప్రజాహృదయనేత అని, ప్రజలసేవే పరమార్ధంగా భావించేనేత అని, అన్నివర్గాల బాగు, సంక్షేమం కోరుకునే నాయకుడని పేర్కొన్నారు. అశేషప్రజాదరణతో తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి అభ్యర్థిగా పిఠాపురంలో పోటీచేసి అఖండవిజయం సాధించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పదవిని చేపట్టారని, నిరంతరం ప్రజలమేలుకోరుకుంటుండే పవన్‌కళ్యాణ్ చిత్రపటాలు సచివాలయాల్లో ఉండాలన్న లక్ష్యంగా తమవంతుగా రెండు సచివాలయాలకు అందజేశామని శ్రీధర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ జనసేన నాయకుడు జె.పి.ప్రసాద్, నాయకులు వంశీ, సురేంద్ర, రాఘవ, గణేష్, కిరణ్, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సౌత్ మోపూర్‌లో పారిశుధ్య కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో ప్రధాన రహదారిపై పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. యంత్రాల ద్వారా మురికి కాలువ పూడిక తీయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నారాయణ గ్రామంలో పలు వీధులు తిరిగి గ్రామస్తులకు వారి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణ, గ్రామ ఉపసర్పంచ్ సల్లా నరసయ్య, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## శోభాయాత్రను జయప్రదంచేయాలి : తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఈనెల 21వ తేదీన హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే హనుమాన్‌శోభాయాత్రలో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హనుమాన్ భక్తుడు, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ తుమ్మల చంద్రారెడ్డి కోరారు. శోభాయాత్ర సన్నాహక కార్యక్రమం శుక్రవారం ఆత్మకూరులో హనుమాన్‌భక్తులు నిర్వహించగా పాల్గొన్న తుమ్మల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఎంతో మంచిదని, పట్టణానికి అరిష్టాలు లేకుండా కాపాడే కార్యక్రమమని, పార్టీలు, కులమతాలకతీతంగా అందరూ విరివిగా శోభాయాత్రలో పాల్గొనాలని చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరులో పెద్దఎత్తున హనుమాన్ శోభాయాత్ర నిర్వహించతలపెట్టడం అత్యంత శుభపరిణామమని చంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు.

## సచివాలయానికి ముఖ్యమంత్రి చిత్రపటం బహుకరణ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆర్‌వై పాలెం సచివాలయానికి ఆ గ్రామానికి చెందిన జనసేన నాయకులు నారదాసు రవి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ,సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చిత్రపటాలను శుక్రవారం ఆ గ్రామ సచివాలయ ఉద్యోగులకు అందజేశారు. ఎన్డీఏ కూటమి ఐదేళ్లలో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని, ప్రజా పాలన జరిగే సచివాలయాల్లో వారి చిత్రాలను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని టిడిపి, జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.వై పాలెం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీందర్‌ని కలిసిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ న్యాయవాది, జిల్లా ఎస్సీ అండ్ ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఐ.సాయి ప్రసాద్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తన సమస్యలను కొన్ని మంత్రికి వివరించిన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఆర్. కుమార్, లంకే. మహేష్, కెవి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఫలించని ప్రభుత్వ కాలేజి ప్రయోగం

- 24మందికి నలుగురే ఉత్తీర్ణత
- కాలేజి మూసివేత



ఆత్మకూరులో బాలికల ప్రభుత్వ జూనియర్‌కాలేజి ప్రవేశ మార్గం



కేటాయించిన భవనాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ప్రభుత్వ బాలికల జూనియర్‌కాలేజి ప్రయోగం, ప్రయత్నం ఫలించేనా అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్న తరుణంలో గత ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాలు చూస్తే ఈప్రయోగం ఫలించలేదని భావిస్తుండగా ఈ విద్యాసంవత్సరం ఈకాలేజిని మూసివేశారు. కాలేజి మంజూరుచేసిన ప్రభుత్వం అందుకుతగిన అధ్యాపకులను నియమించలేదు. ఇంటర్మీడియట్ ఫలితాలు చూస్తే 24 మంది విద్యార్థులు పరిక్షలకు హారుకాగా కేవలం నలుగురు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. అయితే కొందరికి సున్నాలు, ఒకమార్కు వచ్చాయని, ఏదో పొరపాటు జరిగి ఉంటుందని, రీవాల్యేషన్‌కు దరఖాస్తులు చేస్తున్నామని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శేషాద్రివాసు అప్పట్లో పేర్కొన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో తరగతుల విలీనం, ఉన్నత పాఠశాలల్లో జూనియర్ కాలేజిల ఏర్పాటుకు నిర్ణయించి గత ఏడాది ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజిని ఏర్పాటు చేశారు. ఇదే ప్రాంగణంలో ఒక ప్రభుత్వ జూనియర్‌కాలేజి (కోఎడ్యుకేషన్) ఉండగా ఇదే ప్రాంగణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల ప్రభుత్వ జూనియర్ కాలేజిని ప్రారంభించారు. ఈపాఠశాల ప్రధానోపాధ్యాయుడునే ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా నిర్ణయించారు. ఉన్నత పాఠశాలకు చెందిన కొన్ని గదులను కేటాయించారు. బాలికలకు ప్రత్యేక కాలేజి కదా అని దాదాపు 45మంది విద్యార్థినిలు ఈకాలేజిలో చేరారు. అయితే ప్రభుత్వం ఒక్కరినైనా లెక్చరర్‌లను నియమించలేదు. సిబ్బందిని నియమించలేదు. దాంతో దాదాపు 20మంది విద్యార్థినిలు ఇతర కాలేజిల్లో చేరారు. ఇక బైపిసి, ఎంపిసి గ్రూపుల్లో 25మంది విద్యార్థినిలు ఈ కాలేజిలో కొనసాగుతుండేవారు. ఆ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఏంచేయాలో తోచక మ్యాథ్స్‌కు తమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బోధించేలా, మరో ఇద్దరు ఇతర ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు బోధించేలా తాత్కాలిక ఏర్పాటు చేశారు. సైన్స్ బోధనకు ఆ ప్రాంగణంలోని జూనియర్ కాలేజిలో తరగతులకు పంపుతున్నారని చెబుతున్నారు. ప్రాథమిక పాఠశాలలకు చెందిన 3,4,5 తరగతుల విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన ప్రభుత్వం అదనంగా ఉపాధ్యాయులను నియమించలేదని, ఎలాగో సర్ధుకుపోతున్నామని పలువురు ఉన్నతపాఠశాలల అధ్యాపకులు చెబుతుండేవారు. కాలేజిలో పాఠ్యాంశాల వారీగా బోధించే అధాప్యకులను నియమించకపోవడం విడ్డూరంగా ఉందని, విద్యా సంవత్సరం ముగిసే సమయం వరకు ఇదే పరిస్థితి కొనసాగితే ప్రస్థుతం ఉన్న విద్యార్థినిలు రాబోవు సంవత్సరం ఇక్కడే కొనసాగుతారా, కొత్తగా ఎవరైనా చేరతారా అనే సందేహం కూడా పలువురిలో వ్యక్తమవుతుండేది. కాలేజి ఏర్పాటుచేశాక కొందరినైనా అధ్యాపకులను నియమిస్తే కదా అని కొందరభిప్రాయపడుతుండేవారు. మరి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అనేక సంస్కరణలు తెచ్చామని చెబుతున్న పాలకులకు ఇక్కడి విషయం తెలుసా లేదా, ప్రభుత్వం నిర్ణయించినా అధికారులు లెక్చరర్లను నియమించడం లేదా అని కొందరు ప్రశ్నిస్తుండేవారు. తీరా ఫలితాలు చూస్తే 24మందికి నలుగురే ఉత్తీర్ణులుకావడంతో ఈకాలేజి పట్ల విముఖత వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడిరది. తీరా చూస్తే ఈకాలేజికి అధ్యాపకులను, సిబ్బందిని నియమించే చర్యలు తీసుకొనకుండా ఏకంగా కాలేజినే ఈ విద్యా సంవత్సరారంభంలో మూసివేయడం గమనార్హం.

# ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో అనేకమంది ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటున్నారని, వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డిలు అధికారులను కోరారు. పట్టణంలోని 15వవార్డు సమీపంలో తిప్పపై పోరంబోకు స్థలాలను కొందరు జెసిబితో చదునుచేసి ఆక్రమించుకోబూనడంతో పులిమి శైలజారెడ్డి, ఆప్రాంత పలువురు మహిళలు వెళ్ళి పరిశీలించారు. ఈవిషయాన్ని చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. దాంతో వారంతా ఆప్రాంత మహిళలతో కలిసి స్థానిక ఆర్డీవో కె.మధులత, తహశిల్దారు శివనాగిరెడ్డి, కమీషనర్ ఫజులుల్లాలను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. అక్కడ తిప్పపోరంబోకును కొందరు ఆక్రమించుకుంటున్నారని, అదే ప్రాంతంలో అనేకమంది గిరిజనులు ఇంటిస్థలాలు లేక తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని, అలాంటి ఖాళీస్థలాలను



గిరిజనులకు ఇవ్వాలని, ఆక్రమణలపై తగు చర్యలు సత్వరమే తీసుకోవాలని వారు ఆర్డీవో, తహశిల్దారు, కమీషనర్‌లను కోరారు. తాము పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఆక్రమణల గురించి చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, మాజీ వైస్‌చైర్మెన్ తుమ్మల చంద్రారెడ్డి, తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డిలు అధికారులతో సుదీర్ఘంగా వివరాలతో చర్చించారు.



## మంత్రుల రాకపై ప్రాజెక్టు అధికారుల సమాయత్తం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయాన్ని ఈనెల 14వ తేదీన ముగ్గురు రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నారు. నేపథ్యంలో సోమశిల ప్రాజెక్టు అధికారులు జలాశయాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు కసరత్తు ప్రారంభించారు. భాగంగా జలాశయ సిబ్బంది ప్రాజెక్టు పై గల ఎర్త్ డ్యాం, స్పిల్ వే పై గత కొన్ని సంవత్సరాలుగా పేర్కొని ఉన్న దుమ్ము, మట్టి వ్యర్ధాలను తొలగించే పనిలో బిజీ అయ్యారు. వర్క్ చార్జ్ సిబ్బంది ముళ్లపదలు, పిచ్చి మొక్కలు తొలగిస్తున్నారు. పరిశుభ్ర ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు ద్వారా మంత్రులకు ఘన ఆహ్వానం పలకాలని ప్రాజెక్టు ఎస్ఈ వెంకట రమణారెడ్డి స్థానిక అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. సోమశిల ప్రాజెక్టుతో పాటు, సోమేశ్వర ఆలయాన్ని కూడా మంత్రులు సందర్శించనున్నారు.

## రీచ్‌ను పరిశీలించిన అధికారులు

సూర్య కథనానికి స్పందన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు ఇసుక రీచ్ ప్రాంతాన్ని శుక్రవారం మైనింగ్, సెబ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. రీచ్‌కు ఎటువంటి అనుమతులు లేకుండా అడ్డుగోలు అక్రమ ఇసుక దోపిడి యదేచ్ఛగా సాగించిన తీరుపై సూర్య కథనాన్ని ప్రచురించింది. ఇదేందబ్బా ఈ దోపిడీ అన్న కథనానికి స్పందించిన అధికారులు శుక్రవారం సాయంత్రం రీచ్‌ను సందర్శించి ప్రాంతాన్ని పరిశీలించారు. ఇసుక అక్రమ దోపిడీ కేవలం రెండు రోజుల్లో రాత్రి పగలు అని తేడా లేకుండా సాగింది.గురువారం రాత్రంతా 50కి పైగా భారీ టర్బో లారీల ద్వారా పెన్నా ఏటిలో దొరికినంతవరకు సిలికాను తవ్వి దోచుకుని పోయారు.శుక్రవారం తెల్లవారుజామున ఈ దందాను ముగించిన అక్రమార్కులు నాలుగు భారీ హిటాచిలతో రీచ్ ప్రాంతాన్ని వీడి ఎటు వెళ్లారు ఆచూకీ లేకుండా మాయం అవడంపై సర్వత్ర అవాక్కు అవుతున్నారు. పట్టపగలే బహిరంగంగా నాణ్యమైన ఇసుకను తరలించుకు వెళ్తున్న ఏం తెలియనట్టు, ఏం పట్టనట్టు ఆయా శాఖ అధికారులు వ్యవహరిస్తూ వచ్చారని, సర్వం మంగళం అయ్యాక తగుదునమ్మా అంటూ అది ఆలస్యంగా స్పందించడం వారికి షరా మామూలే అన్న విమర్శలు తీవ్రంగా వినవస్తున్నాయి. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యపు తత్వాన్ని వీడి, త్వరితగతిన స్పందించేలా నిబద్ధతతో విధులు నిర్వహిస్తే బాగుంటుందని గ్రామస్తులు అంటున్నారు.

## మంత్రుల పర్యటనను విజయవంతం చేద్దాం..

- టీడీపీ మండల అధ్యక్షురాలు సునీత



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** రేపు ఆదివారం ఉదయం పదిగంటలకు ముగ్గురు రాష్ట్ర మంత్రులు సోమశిల ప్రాజెక్టును సందర్శించనున్నారని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత శుక్రవారం పిలుపునిచ్చారు. ఆత్మకూరు ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అభ్యర్ధన మేరకు ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల జలాశయాన్ని సందర్శించనున్నారని ఆమె తెలిపారు. నేడు జరగాల్సిన వారి పర్యటన కార్యక్రమం కొన్ని అనివార్య కారణాలవల్ల రేపటికి వాయిదా పడిందని ఆమె అన్నారు. కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో మొదటి అభివృద్ధి, పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి నాంది పలకనున్నదని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికలలో చేసిన వాగ్దానానికి కట్టుబడి తొలి ప్రాధాన్యతగా ప్రాజెక్టు, సోమేశ్వరాలయ అభివృద్ధికి కార్యాచరణ ప్రారంభించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం మన అందరి బాధ్యత అని ఆమె అన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్టులో

## మండల వాసి శ్రావన్ కుమార్‌కి 2ర్యాంక్



**బోగోలు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్టులో రాష్ట్రస్థాయి 2వ ర్యాంకు బోగోలు మండలం ఎస్వి పాలెం మాజి సర్పంచ్, మాజీ రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ మెంబరు కట్టిపల్లి భవాని సింహాద్రిల కుమారుడు 'కట్టపల్లి శ్రావణ్ కుమార్' కైవసం చేసుకున్నారు. శ్రావణ్ కుమార్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆప్ టెక్నాలజీ సూరత్ కల్ లో కెమికల్ ఇంజనీరింగ్ నందు బిటెక్ యంటెక్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. యూనివర్శిటీ స్కాలర్‌గా వుంటూ సివిల్స్ లో ర్యాంకు సంపాదించడమే ధ్యేయమని తెలిపారు.